# యౌవనము యొక్క పరిశుద్ధత మరియు ముత్యములు

## The Holiness and Pearls of Adolescence

## ఉపోద్ఘాతం

యౌవనము అనేది కౌమారదశ (యౌవనదశ) నుండి పరిపక్వత చెందే దశ వరకు ఉన్న సమయం. కౌమారదశ అనేది లైంగికంగా ఉత్పత్తి చేయగల స్థితి లేదా స్థాయి. పరిపక్వతకు నిర్వచనాలలో చాలా రకాలు ఉన్నాయి. ఈ పాఠ్య సందర్భంలో, దీని అర్థమేమిటంటే కౌమార దశ నుండి పూర్తి అభివృద్ధిగల స్థాయి. ఈ స్థాయిలో మానవ శరీరమునందు ప్రేరేపకమైన మరియు శక్తివంతమైన మార్పులు ఉన్నప్పటికిని, మన ఆసక్తి -మనస్సు, హృదయం మరియు మనస్సాక్షి యొక్క పరిపక్వతలో ఉంటుంది.

ఈ ప్రస్తుత యుగంలో ఉన్న "ఆధిపత్యము మరియు అధికారము, శక్తి మరియు ప్రభుత్వము" పట్ల తమ గాయపడదగిన స్థితిని యౌవనస్థులు గ్రహించేలా సహాయం చేయడమే ఈ పాఠం యొక్క ఉద్దేశం. సంతోషంగా విశ్వాసం కలిగియున్నవారి కోసం, ఈ శక్తులపై యేసు రాజుగా పరిపాలిస్తాడు. ఈ శక్తులు ఎఫెసీ. 1:9 మరియు 3:11లో సూచించబడ్డాయి. శక్తులలో ఒక శక్తి ప్రత్యేకంగా ఎఫెసీ. 2:1-3 మరియు 6:10-18లో సాతానుగా గుర్తించబడింది.

యౌవనదశ అనేది ప్రజల జీవిత కథలో ఒక స్థాయి. అన్ని కథలలో వలెనె ఒక కథానాయకుడు (protagonist) మరియు ప్రతినాయకుడు (antagonist) ఉన్నారు. మన తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తునకు కథానాయకుని పాత్రను ఇచ్చాడు. అక్షరార్థముగా సాతాను అంటే విరోధి లేదా ప్రతినాయకుడు, కొంత కాలం లోకరాజ్యాన్ని ఏలునట్లు దేవుని చేత సాతాను అనుమతించబడ్డాడు (యోహాను 12:30). దేవుడు మానవాళి కోసమే ఉన్నాడు. సాతాను మానవాళికి వ్యతిరేకమై వున్నాడు.

దేవుడు ప్రజలందరికి ఎన్నుకునే శక్తిని ఇచ్చాడు. యౌవనదశలో తమ అవకాశాల కోసం యౌవనస్థులు బాధ్యులుగా మారారు. ప్రత్యేకంగా యౌవనస్థులు వారి యౌవనదశ కాలంలో సాతాను కార్యక్రమాల పట్ల గాయముల పాలైయ్యే వీలు కలిగియున్నారు (vulnerable). సాధారణంగా సాతాను ప్రేరేపిత కార్యక్రమాలను నడిపించు నాయకులు మరియు ప్రవక్తలు "గొఱ్ఱెల చర్మము"లో వస్తారు. మత్తయి 7:15; 2 కొరింథీ. 11:14.

*అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొఱ్ఱెల చర్మములు వేసికొని మీ యొద్దకు వత్తురు కాని లోపల వారు క్రూరమైన తోడేళ్ళు. వారి ఫలముల వలన మీరు వారిని తెలిసికొందురు. ముండ్లపొదలలో ద్రాక్షపండ్లనైనను, పల్లేరు చెట్లను అంజూరపు పండ్లనైనను కోయుదురా?*

*మత్తయి 7:15, 16.*

యేసు ఇలా చెప్పినప్పుడు చాలా వరకు తన మనస్సులో ఖచ్చితంగా యౌవనస్థులను కలిగియున్నాడు;

*పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందులయెదుట వేయకుడి; వేసినయెడల అవి యొకవేళ వాటిని కాళ్ళతో త్రొక్కి మీ మీద పడి మిమ్మును చీల్చివే యును. మత్తయి 7:6.*

దయచేసి మన అభ్యాసంలో ఉన్న 5వ భాగం, రెండవ పాఠాన్ని మరలా చూడండి. ప్రతి వ్యక్తి తన పుట్టుక నుండి జీవితంలోని యౌవనదశ ద్వారా ఎలా అభివృద్ధి చెందుతాడో అనే దానిపై నొక్కి ఒక్కాణిస్తూ ఆ పాఠం యొక్క కొనసాగింపు ఉంటుంది. ఈ అభ్యాసం మత్తయి సువార్త ఏడవ అధ్యాయంలో ఉన్న యేసు యొక్క కొన్ని బోధలను కలిగిఉంటుంది. పుస్తక రూపం యేసు తీర్పు దినపు దృశ్యంతో ప్రారంభమై గత లేఖనాన్ని గూర్చి పని చేస్తుంది.

## పాఠం

యేసు తీర్పు దినపు ప్రకటన (Pronouncement):

*ఆ దినమందు అనేకులు నన్ను చూచి -ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు -నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును. మత్తయి 7:23.*

ప్రతి క్రైస్తవుడు దీనిని తప్పక ఆలోచించాలి. యేసు పట్ల తన యొక్క ఆధ్యాత్మికమైన భక్తి (allegiance) ని చూపించని ఒక వ్యక్తిని గూర్చి ఆయన మాట్లాడటం లేదు (21 వచనం). తీర్పు అనే అంశంపై ఉన్న పాఠంలో ఈ వాక్యం బాగా పని చేస్తుంది; అయినా, ఇది మన అంశం కాదు. "యేసును ఎరుగుట" అనే దాని భావాన్ని మనం గ్రహించాలని కోరుతున్నాము, ఎందుకంటే దైవత్వాన్ని తెలుసు కోవటం మరియు దైవత్వం చేత తెలుసుకోబడటం అనేది యోహాను 17:3 లో ఉన్న నిత్యజీవమునకు సమాన అర్థం గలది.

యేసు తన స్వంత ఉద్రేక వైఖరులను బోధించటంచేత కొండ మీద ప్రసంగమును ఆయన ప్రారంభించాడు. ఆయన అదే విధమైన ఆలోచనతో దానిని ముగించాడు; అంటే, **యేసును తెలుసుకున్న అదే సమయంలో**, దైవత్వం చేత తెలుసుకొనబడి, ఆ తర్వాత పరలోకంలో ఉన్న సమాజ జీవితంతో దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోవటం ఎలాగో అనేదే ఆ ఆలోచన (యాకోబు 1:12; 2:5). అందుచేతనే యేసు తన ప్రసంగంలో తీర్పును గూర్చి పలికిన కొద్దిమాటలను ప్రతి క్రైస్తవుడు తీవ్రంగా పరిగణించాలి. యేసు సిలువ మీద చనిపోయి తన బాధను మనం జ్ఞాపకం చేసుకునేలా ఆదివారపు ఆరాధనను స్థాపించటమే భూమి మీద ఆయన పరిచర్యయై వున్నదని తలంచేవారి ఆలోచన యొక్క తీవ్రమైన కోణాలను ఖచ్చితంగా తెరిచేది ఒకటి ఉంది. అదేమిటంటే, యేసు యొక్క నాలుగు పదాలు- "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను".

యేసు జీవమైయున్నాడు మరియు ఆయన జీవము జీవితాన్ని గూర్చి మనల్ని వెలిగిస్తుంది (enlightens) (యోహాను 1:5; 14:6). ఎప్పుడైతే క్రైస్తవులైన మనం జీవపు వెలుగునకు మన హృదయాలను మరియు మనస్సులను తెరుస్తామో, అప్పుడు మనం క్రొత్త నిబంధన యొక్క జీవ నియమాన్ని అంగీకరిస్తాం. మనం "ఇరుకు ద్వారమున ప్రవేశిస్తాము." మత్తయి 7:13. ఈ జీవ నియమాలు మన హృదయాలపై మరియు మనస్సులపై ముద్రించబడుచున్న కొలది, ఆ సమయంలోనే మనం యేసుక్రీస్తు సారూప్యమును సంతరించుకుంటాము (హెబ్రీ. 8:10; రోమా 8:29). ఈ రీతిగా యేసు ఒక వ్యక్తిని తెలుసుకుంటాడు మరియు ఒక వ్యక్తి యేసును తెలుసుకుంటాడు.

యేసు తన ప్రసంగంలో బోధించిన ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులను మరియు గుణాలను అభివృద్ధి చేసుకోవడం అనేది మాత్రమే దైవత్వం చేత తెలుసుకొనబడుటకు ఒక వ్యక్తి ఆశించగల మార్గమై ఉంది.

> *ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమై యున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే. మత్తయి 7:14.*

ఈ ద్వారము గుండానే పరిశుద్ధత యొక్క ఇరుకు మార్గంపై క్రైస్తవులమైన మనం మన నడకను ప్రారంభిస్తాము (యోహాను 10:7-11). మనం నీతిని జరిగిస్తాము. అది మనల్ని పరిశుద్ధతకు నడిపిస్తుంది. (రోమా 6:19-23). మన ఇహలోక అవసరతల సంతృప్తిని మనం పొందుతాము మరియు మన ఉన్నతమైన అవసరతల కొరకు నిరీక్షణను కలిగియుంటాము (రోమా 2:7,10). ఇతరుల కొరకు "ఉప్పు మరియు వెలుగు"గా మన ప్రభువును సేవించడానికి మనం అంకితమయ్యాం. మనం సంతోషంగా ఉన్నాము.

ఈ బోధలను మనం మనస్సులో ఉంచుకొనియుండగా, ఒక శిశువు గర్భధారణ మరియు జన్మ మొదలుకొని యౌవన దశకు వచ్చే వరకు అతని లేక ఆమె యొక్క ప్రక్రియలను చూద్దాం. ప్రతి వ్యక్తి యొక్క ఆత్మ దేవుని నుండి వచ్చును (హెబ్రీ. 12:9). ప్రతి వ్యక్తి ఆత్మ శరీరములోనికి వచ్చేటప్పుడు అది దేవుని పోలికలో రూపొందింపబడి ఉంటుంది (యాకోబు 3:9). మన అంతరంగ పురుషుని రూపాన్ని బట్టి యేసు ఇలా చెప్పి ఉండవచ్చు, "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు." మత్తయి 5:48.

ఒక వ్యక్తి ఆత్మను దేవుడుంచిన శరీరం, భూ పదార్థం నుండి వచ్చింది. అది తిరిగి మరలా భూమికి చేరుతుంది. మరియు ఆత్మ దానిని అనుగ్రహించిన దేవుని యొద్దకు తిరిగి వెళుతుంది (ప్రసంగి 12:7). ఒక వ్యక్తి యొక్క మనస్సు, హృదయం మరియు మనస్సాక్షిని కలిగిన ఆత్మ యేసును తెలుసుకోవాలి మరియు యేసు చేత తెలుసుకొనబడాలి; లేదంటే, ఆమె గాని అతడు గాని పరలోకంలో దేవునితో ఉండటానికి ఆహ్వానించబడరు. ఈ ఆత్మ అది ఉంచబడిన శరీరంలో ఒక జీవించే ప్రాణి (ఆది. 2:7). మనం క్రొత్తగా జన్మించిన ఒక శిశువును వివరించాము. ఈ శిశువుకు "పుట్టుకతో పాటుగా వచ్చిన పరికరం" యొక్క విభిన్నత (variety of instinctual equipment) ఉంటుంది. 1వ భాగం, ఒకటవ పాఠంలో ఉన్న ఉపోద్ఘాతాన్ని దయచేసి తిరిగి మరలా చూడండి.

ఈ స్వాభావిక పరికరం చిన్న బిడ్డ ఉన్న వాతావరణం పట్ల స్పందించటానికి చిన్న బిడ్డను ప్రేరేపిస్తుంది. ప్రతి తల్లి, ప్రతి తండ్రి అర్థం చేసుకునేలా, శిశువు తన పుట్టుకతోపాటుగా వచ్చిన పరికరం కొరకైన సంతృప్తిని వెదకటం ప్రారంభించును. వారు వెదకుతారు, వారు తడతారు తర్వాత వారు సహాయం కోసం అడుగుతారు (మత్తయి 7:7,8). ఈ శిశువులలో చాలా మందికి, దేవుడు పిల్లలను రూపొందించిన మార్గం చొప్పున -వారు సంతృప్తిని పొందుకోవడానికి సహాయం చేసేలా ప్రేమగల తల్లిదండ్రులను ఇచ్చాడు. అలాగే తల్లిదండ్రులకు వారి పిల్లల నిర్వహణకై ఆహారాన్ని, వస్త్రాలను మరియు నివాసాన్ని కూడా దేవుడు అనుగ్రహించాడు (మత్తయి 6:26). దేవుడు వారి బిడ్డను తన కొరకు పెంచునట్లు రూపించాడు (యెషయా 43:6,7). ఒక వ్యక్తి అడిగి, వెదికి మరియు తట్టే వాటి విషయమై ప్రేమించే తల్లి తండ్రివలె దేవుడు సరిగా ప్రతిస్పందిస్తాడు.

> *మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగినయెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగినయెడల పామునిచ్చునా? మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవుల నియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవుల నిచ్చును. కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది. మత్తయి 7:9-12.*

ఈ పాఠ్య భాగ వరుసలో మనం అభ్యసించినట్లుగా, పిల్లలు తమ అవసరతల సంతృప్తిని వెదకటంలో వారి వ్యక్తిత్వం మరియు గుణం అభివృద్ధి చెందుతుంది.

జీవానికి నడిపించే మార్గాన్ని కేవలం కొద్ది మంది మాత్రమే ఎందుకు కనుగొంటారో యౌవనస్థులు గ్రహించేలా సహాయపడటానికి, పుట్టుక నుండి యౌవనదశ వరకు ఉన్న జీవిత స్థాయిల యొక్క కొన్ని భావనలను మనం అర్థం చేసుకోవాల్సి ఉంది. "ఎక్కువగా ప్రయాణించని మార్గం" (The Road Less Travelled) అనే పేరుతో ఉన్న డా. ఎమ్. స్కాట్ పెక్స్ పుస్తకాలలో ఈ భావనలు (concepts) కొన్ని కనబడ్డాయి. అవి క్రింద ఉన్నాయి.

1. "నేను -నువ్వు" అనే భావనను గూర్చి తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. క్రొత్తగా జన్మించిన శిశువులు తమకు మరియు ఇతరులకు ఉన్న తేడాను గమనించరు. వారికి ఒక

సంవత్సరం వయస్సు వచ్చిన తర్వాత, తాము ఇతరుల నుండి వ్యత్యాసమైన వాటిని వారు తెలుసుకోవచ్చు. ఆట ఆడటానికి వారు సామర్థ్యత కలిగిన సమయంలో ఇలా జరుగుతుంది, "ఇది నా ముక్కు, అది నీ ముక్కు," వారికి రెండు సంవత్సరాలు వచ్చిన తర్వాత అహం, "స్వభావము" యొక్క భావనను వారు పూర్తిగా అర్థం చేసుకుంటారు. "నీ నుండి నేను వేరైయున్నాను," తర్వాత వారు తమ స్వంత "అహం -సరిహద్దుల"లోనే ఒంటరిగా జీవిస్తారు.

2. వారు తాము వ్యక్తులని తెలుసుకున్న తర్వాత, వారిని వ్యక్తుల వలెనె తల్లిదండ్రులు గౌరవించాలి. పిల్లలు ఇతరులతో ఆటలు ఆడటానికి ప్రేమగా ఇష్టపడినప్పటికిని, దేవుడు కుటుంబాలకు పిల్లల్ని ఆట వస్తువులుగా ఇవ్వలేదు. ఇతరులు జోక్యం చేసుకోవడం బట్టి పిల్లలు ఆడే ఆటలు సంతోషకరమైనవని సూచించబడతాయి, ఎందుకంటే ఇది వారి స్వాభావిక అవసరతలలో ఒక దానిని గాని మరెక్కువ వాటిని గాని తృప్తిపరుస్తుంది. వారి భౌతిక మరియు మానసిక సామర్థ్యాలతో సరి పడే ఆటలనే వారు ఆడతారు. వారికి ప్రస్తుత సామర్థ్యాలు లేనప్పుడు వారు ఆడే ఆటలయందు వారికి ఆసక్తి ఉండదు. మరొక మాటలో, జీవితం యొక్క క్రొత్త స్థానాలను చేరటానికి వారికొక స్వాభావిక అవసరత ఉంటుంది. ఇదంతయు మనకు చెప్పేదేమిటంటే పిల్లలకు దేవుడిచ్చిన అవసరతల కొరకు సంతృప్తిని పొందడానికి ఆటలు అనేవి పిల్లలు నేర్చుకునే స్థలమై వుంది. ఇతరులతో ఆడటమనేది ఇతరుల స్థాయిని బట్టి వారికి సాంఘిక అంగీకరణను ఇస్తుంది. ఆడటానికి నేర్చుకోవడమనేది ఒక సాధించే కర్తవ్యమైయున్నది. సాంఘిక అంగీకరణతో పాటు సాధించుట అనేది, మానవాళి యొక్క బహు ఆహ్లాదకరమైన సాఫల్యతలలో (accomplishments) ఒకటి. ఇది మహిమ కొరకైన మన అవసరతను సంతృప్తిపరుస్తుంది. ప్రతిఫలంగా, తల్లిదండ్రులు తమ పిల్లల జీవితాలలో ప్రతి స్థాయి నొద్ద స్నేహపూర్వకంగా నేర్చుకునే వాతావరణంలో వారు సాధించేలా పిల్లలకు సహాయం చేయవలసి వుంది.

3. పిల్లలు తమ శరీరాలను గూర్చి, ప్రత్యేకతలను గూర్చి మరియు సామర్థ్యాలను గూర్చి న్యూనతాభావాన్ని అభివృద్ధి పరచుకోవడానికి సులభంగా మనస్సులో నాటు కొనేవారని తల్లిదండ్రులు తప్పక అర్థం చేసుకోవాలి. మన పిల్లల్ని క్రమశిక్షణలో పెట్టాల్సిన అవసరముంది, కాని వారు న్యూనతగా భావించేలా చేయవద్దు (కొలొస్స. 3:21). ఇంకా వివరంగా చెప్పాలంటే, పిల్లలు మిశ్రిత భావాలను అభివృద్ధి చేసుకునేలా తల్లిదండ్రులు మరియు కొంతమంది ముఖ్యమైన వ్యక్తులు కారణం కాగలరు. దయచేసి మన గత పాఠాన్ని మరలా చూడండి. కోపం, భయం మరియు న్యూనతా భావాల యొక్క మిశ్రిత భావాలు వ్యక్తిత్వాన్ని పడద్రోసి గుణం యొక్క శక్తిని దోచుకుంటాయి; కాబట్టి, విచ్ఛిన్నత అనేది స్వాభావిక అవసరతలను సంతృప్తిపరచుకునే లక్ష్యాలను చేరు ప్రజల శక్తి నుండి సమయాన్ని, బలాన్ని దూరం చేస్తుంది. పిల్లలు వారి సహజ అవసరతల సంతృప్తిని పొందడానికి వారు చేసే విషయాలను బట్టి వారిని తిట్టినప్పుడు, నేర్చుకోవడం అనేది చేయడానికి సరియైనది కాదని వారు భావించవచ్చు. వారి అవసరత నిమిత్తం నేర్చుకోవడానికి వారు అవమానంగా భావించవచ్చు. ఇక చేరుకోటానికి, పొందడానికి యత్నించాలంటే వారు భయకంపితు లవ్వవచ్చు. వారు కోపోద్రేకులు కావచ్చు ఎందుకంటే వారు తమ లక్ష్యాలను చేరుకొనుటకు అనుమతించబడలేదు. ఈ రీతిగా పిల్లల్ని ప్రియముగా ప్రేమించే తల్లిదండ్రుల చేత బిడ్డలో న్యూనతా భావాలు అభివృద్ధి చెందబడగలవు. ఈ మిశ్రిత భావాలు యౌవన ప్రజల అసంకల్పిత స్థితిలో బంధింపబడతాయి. తమ సిగ్గును గూర్చి గాని కలహమాడాలనే తమ భావాన్ని గూర్చి గాని వారు ఎరిగినవారై యుండరు. ఈ ప్రవర్తన, అలాగే సమాజ వ్యతిరేకమైన ఇతర ప్రవర్తన - అవమానం మరియు సిగ్గు అనే భావాలను బంధించడానికి కారణం కాగలదు. కౌమారదశలో ఉన్న యౌవనస్థులు తమ "స్వభావముల" నియంత్రణను సాతాను లోక శక్తులకు అప్పగించుకోవడానికి మిశ్రిత భావాలే ముఖ్య కారణమైయుండవచ్చు. వారు పరిశుద్ధమైన దానిని అపవిత్రతకు ఇస్తున్నారు. గొప్ప వెల కలిగిన ముత్యమైన దేవుని రాజ్యాన్ని వారు వదిలేస్తున్నారు (మత్తయి 13:44-46).

తల్లిదండ్రులు తమ స్వంత ప్రవర్తన కొరకైన ప్రేరేపణను అర్థంచేసుకోవడానికి తమ్మును తాము పరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది. వారొక వేళ ఒక న్యూనతా భావాన్ని కలిగియున్నట్లయితే వారి పిల్లలు స్తబ్దతగా నేర్చుకునే స్థాయిలో తమ భయాలను మరియు కోపాలను పిల్లలపైకి నెట్టవచ్చు. అభివృద్ధి చెందు సంవత్సరాలలో తల్లిదండ్రులే తమ పిల్లలకు మాదిరిగల వ్యక్తులైయున్నారు. గనుక మనం జాగ్రత్తగా ఉండాలి.

4. స్కూలుకు వెళ్ళక మునుపు చాలా మంది పిల్లలు నేర్చుకునే విధానమే "స్తబ్దతగా నేర్చుకోవడం." పరిశీలించటం చేత వారు నేర్చుకుంటారు. నియమాలు చెప్ప బడటం చేత వారు నేర్చుకోరు. తల్లిదండ్రులు మరియు ఇతరులు వారు చేసే నియమాలు లేదా పొందే నియమాల పట్ల వారెలా నడుచుకుంటారో పరిశీలించటం చేత పిల్లలు నేర్చుకుంటారు. పిల్లలు స్కూలుకు పంపబడినప్పుడు బలవంతంగా నేర్చుకోవడం లేదా పుస్తకం ద్వారా నేర్చుకోవడం అనేది చేర్చబడుతుంది, కాని స్తబ్దతగా నేర్చుకోవడాన్ని కొనసాగించవచ్చు మరియు తప్పక కొనసాగించాలి. "పిల్లల పెంపకం" పై బైబిలులో దేవుడెందుకని ఒక ప్రత్యేకమైన గ్రంథాన్ని పెట్టలేదు అనే దానికి స్తబ్దతగా నేర్చుకోవటం కారణమై ఉండవచ్చు. దేవుడు, యేసు యొక్క మానవత్వం ద్వారా మరియు పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపించిన లేఖనాలను - పిల్లలు స్థబ్దతగా నేర్చుకోవటంలో తల్లిదండ్రులు సరిగా సహాయపడేలా సిద్ధపరిచాడు. పుస్తకాల ద్వారా నేర్చుకునే స్థాయికి పిల్లలు ఎదుగుచుండగా, వారు స్ఫూర్తి ప్రదాతలుగా (role models) అంగీకరించిన

వ్యక్తుల నుండి స్తబ్ధతగా నేర్చు కోవడానికి కొనసాగిస్తారు. బైబిలును నేర్చుకోవడానికి వారు తప్పక బోధింపబడాలి. మన పిల్లల్ని మనం ప్రేమగా పిలుస్తూ పెంచే విషయంలో దేవునికి సహకారంగా ఉండే గౌరవార్థమైన బాధ్యతను తల్లిదండ్రులు కలిగియున్నారు. జీవితంలో ప్రతి స్థాయికి ఉన్న అభివృద్ధికి బహుశా రాదగిన ఫలితాన్ని (probable resul), క్రింద ఉన్న విషయాలలో దయచేసి గమనించండి.

5. ఎరిచ్ ఎరిక్సన్ వ్రాసిన మానసిక సమాజ అభివృద్ధి యొక్క స్థానాలు

| వయస్సు | వ్యక్తిత్వం | వివరణ |
|---|---|---|
| 0-1 | నమ్మకం/అపనమ్మకం | అనుభవాల అనుగుణ్యత, అవిరామం మరియు ఒకే విధానం నమ్మకానికి నడిపిస్తుంది. ప్రతి కూల మైన సంరక్షణ అపనమ్మకానికి నడిపించవచ్చు. |
| 2-3 | స్వయంప్రతిపత్తి/అనుమానం | ఒకని స్వంత గమనం నొద్ద మరియు స్వంత మార్గంలో నైపుణ్యతలను ప్రయత్నించడానికి ఉండే అవకాశాలు స్వయం ప్రతిపత్తికి నడిపిస్తాయి. అతి భద్రత లేదా నిరాధారం అనేవి స్వభావాన్ని లేదా పరిసరాన్ని నియంత్రించుకొనే సామర్థ్యం గూర్చి అనుమానానికి నడిపించవచ్చు. |
| 4-5 | చొరవచూపుట/నేరారోపణ | చర్యలలో పనిచేయుటకున్న స్వేచ్ఛ మరియు ప్రశ్నలకు తల్లిదండ్రులిచ్చే సహనంతో కూడిన జవాబులు చొరవ చూపడంలోనికి నడిపిస్తాయి. |
| 6-11 | కృషి/న్యూనతాభావం | కార్యాలను చేసి జరిగించటానికి అనుమతింప బడటం మరియు సాఫల్యతల కొరకై పొగడబడటం అనేవి కృషికి నడిపిస్తాయి. |
| 12-18 | గుర్తింపు/పాత్రపై అయోమయస్థితి | వివిధ పరిస్థితులలోను మరియు వివిధ వ్యక్తుల చేత ప్రతిఘటించబడినప్పటికీ ఒకని వ్యక్తిత్వంలో ఉన్న అవిరామమును (continuty) మరియు ఒకే విధానాన్ని (sameness) గుర్తించటం అనేది ఆ వ్యక్తి యొక్క గుర్తింపునకు నడిపిస్తుంది. స్థిరత్వాన్ని స్థాపించుటకు సామర్థ్యత లేకపోవడ మనేది (ప్రత్యేకంగా లైంగిక పాత్రలు మరియు వృత్తి పరమైన అవకాశాలకు సంబంధించి) పాత్రపై అయో మయ స్థితిలోనికి నడిపిస్తాయి. |
| యౌవనస్థులు. | సాన్నిహిత్యం/ఒంటరితనం | మరొక వ్యక్తితో గుర్తింపు ఒకటిగా కలిసి పోవడ మనేది సాన్నిహిత్యానికి నడిపిస్తుంది. అలాగే ఇతరులతో ఉండే పోటీతత్వపు సంబంధాలు మరియు పోట్లాడే సంబంధాలు ఒంటరి తనానికి నడిపించవచ్చు. |
| మధ్యవయస్సు. | ఉపకారబుద్ధి/ స్వ-శోషణము | తర్వాత తరాన్ని స్థాపించి నడిపించడమనేది ఉపకార బుద్ధిని ఉత్పత్తి చేస్తుంది. తనకు తానుపట్టించు కోవడమనేది స్వ -శోషణమునకు నడిపిస్తుంది. |
| వృద్ధాప్యము. | యదార్థత/నిస్పృహ | ఒకని జీవితాన్ని అంగీకరించడమనేది ఒక యదార్థత భావంలోనికి నడిపిస్తుంది, కాని పోగొట్టుకున్న అవకాశాలను తిరిగి సంపాదించడం చాలాఆలస్యమై పోయిందనే భావం నిస్పృహకు నడిపిస్తుంది. |

6. భూమి మీద జీవితం సులభం కాదు. ఒక్కసారి గనుక మంచి చెడుల తెలివిని పొందటం వలన మానవాళి ఎరిగినవారైతే, మనం పుట్టిన లోకం మనం "నేర్చుకునే స్థలం"గా మారుతుంది. రోమా 12:21; 16:19. నిజమైన వాస్తవికతను మనం పూర్తిగా ఎరిగిన వారంగా తప్పక మారాలి. "మంచి చెడులను వివేచించుటను" మనం కొనసాగించాల్సిన అవసరత ఉంది. హెబ్రీ. 5:14. మన వెనుక ఉన్న జీవితపు స్థానంలోనికి తిరిగి వెళ్లే అవకాశం లేదు. మన జీవితాలలో ఉన్న ఒక స్థానం నుండి మరొక స్థానంలోకి మనం ముందుకే వెళ్లాలి (ఫిలిప్పీ. 3:12-14). బద్ధకం మరియు భయంతో జయింపబడే ప్రమాదానికి వ్యతిరేకంగా మనం తప్పక పోరాడాలి (2 థెస్స. 3:10-13; 1 యోహాను 14:18).

7. క్రమశిక్షణ: నేర్చుకోవాలంటే ఆలోచించడం అవసరం, ఆలోచించాలంటే ధ్యానం అవసరం; అందుచేత, అడుగుట, వెదకుట, తట్టుట అనేవి భూమి మీద జీవిత ముగింపు వరకు ఉంటాయి (2 తిమోతి 2:15; 3:12-15). క్రైస్తవులు శోధనల చేత అనేక గుణ లక్షణాలను తప్పక అభివృద్ధి చేసుకోవాలి (రోమా 5:3). శోధనలు బాధాకరమైనవి; కాబట్టి, శ్రమపడుటకు మనల్ని మనం క్రమశిక్షణలో ఉంచుకోవాలి (2 తిమోతి 3:12).

ఎ. మన బాధను సంతోషానికి ముందు పెట్టటం చేత మన శోధనలలో శ్రమపడటాన్ని మనం నేర్చుకుంటాము (2 కొరింథీ. 1:7). "సంతోషపడుటకు ఆలస్యం చేయడాన్ని" మనం తప్పక నేర్చుకోవాలి. 2 కొరింథీ. 8:9. మన పని విశ్రాంతి తదుపరి జరుగుతుంది. ఆలస్యం అనే రోగాన్ని (plague of procrastination) మనం తప్పించుకోవాలి (కొలొస్స. 3:17). మనం

సమస్యల్ని తెలీదన్నట్లు వదిలిపెట్టము. అవి నిర్మించబడి మన సమయాన్ని శక్తిని దహించివేయక ముందే మనం వాటిని ఇప్పుడే పరిష్కరించాలి. శోధనలనేవి శరీరంలో ఆనందకరంగా నేర్చుకునే జీవితంగాను మరియు సాధించే ప్రక్రియ జీవితంగాను అంగీకరించబడినప్పుడు, శోధనలు వాటి బాధను కోల్పోతాయి (యోహాను 16:21). తల్లి తన బిడ్డ జన్మ పట్ల చేసినట్లుగా క్రైస్తవులమైన మనం మన శోధనల వైపుగా ముందుకి చూడాలి. ఇది బాధ కలిగిస్తుంది, కాని గొప్ప ఆనందం దాని వెంబడి వస్తుంది. ఈ దృక్పథం శోధనల నుండి బాధను తొలగిస్తుంది.

బి. మన జీవితాల కొరకు మనం బాధ్యతను స్వీకరిస్తాము. నేనున్న స్థితికి నన్ను తెచ్చిన నా నిర్ణయాలకు బాధ్యుడ్ని నేనే. సమస్య అక్కడ బయట లేదు. ఇది స్వపరిశీలనను కోరుతుంది. మనం ప్రతిఫలంపై ఆధారపడక సూత్రంపై ఆధారపడి ప్రేరణకు ప్రతిస్పందిస్తాము. యోసేపు మనకు స్ఫూర్తి ప్రదాత (ఆది. 39:1-20). మన గొప్ప సమస్యలలో ఒక సమస్య మరియు కొనసాగే ఇబ్బందులలో ఒక ఇబ్బంది మనం దేనికి బాధ్యులమో దేనికి కాదో దృఢపరచటమే. మనం తీర్పు తీర్చబోము. యేసు మనకు చెప్పినట్లుగా, అది కేవలం మన స్వంత పాపములను ప్రతిబింబిస్తుంది. మనం దేనికి బాధ్యులమైయున్నామో దానిని మనం దృఢపరచి అంగీకరిస్తాము. మన వైఫల్యాల కోసం ఇతరులను మనం నిందించము.

సి. మనం సత్యానికి అంకితమయ్యాం (లూకా 16:10). మనం దేవుని నీతికి దాసులమై యున్నాము (రోమా 6:18). మనం ప్రస్తుత వాస్తవికతలో జీవిస్తాము. మనం వెనక్కి చూడము, నిన్న అనేది చాలా భారమైనదిగా మారవచ్చు. మనం భవిష్యత్తులోనికి చూస్తాము. గతంలో బాగా పనిచేసిన పాత పద్ధతులను ఉపయోగించడానికి మనం యత్నించము. మంచి పాత రోజులు అద్భుతమైనవిగా ఉండి యుండవచ్చు; అయిననూ, మనం ప్రస్తుత వాస్తవికతను నిజమైన వాస్తవికతగా అంగీకరిస్తాము. తమ గత జ్ఞాపకాలను పట్టుకుని వేలాడేవారు "స్థలమార్పు" అనే మానసిక వ్యాధితో బాధపడతారు.

డి. మనం వాస్తవికతకు అంకితమైనప్పటికిని, మనం మృదువైనవారము. పట్టు విడువని సందర్భాలలో మనం తీర్చే నీతివంతమైన తీర్పుకు మన విలువలలో కొన్నిటిని జోడించవలసివుంది. మన ఉద్రేకాలను మనం స్వాధీన పరచుకొని సూత్రంపై ఆధారపడిన జీవిత నిర్ణయాలను మనం తీసుకోవాలి. సంపూర్ణ సత్యం కోసం ఇతర ప్రజలు సిద్ధపడని సమయమొకటి ఉండవచ్చు. "జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును." 1 కొరింథీ. 8:1. ప్రజలు గ్రహించనంత వరకు (receptive) మన నీతివంతమైన తీర్పును మనం వెల్లడిచేయము. ఇది "మాటలకు మధ్య వచ్చే అన్య ప్రసంగము" అని పిలువబడుతుంది.

8. ఎప్పుడైతే యౌవనస్థులు మానసికంగా మరియు భౌతికంగా కౌమారదశలోనికి వృద్ధిచెందుతారో, అప్పుడు పరిపక్వత విషయం నొద్ద వారు పాపులుగా మారతారని వారు తప్పక తెలుసుకున్నవారై ఉండాలి. ఇది వారిని దేవుని నుండి వేరుపరుస్తుంది. ఇది ఆత్మీయమరణమై వుంది. ప్రజలందరూ ఆదామునకు సంబంధించినవారై వున్నారు (1 కొరింథీ. 15:45-49). అతడు దేవునితో ఉన్న నిబంధనను అతిక్రమించాడు మరియు దానికి ఫలితంగా మంచి చెడుల తెలివిని మానవాళి పొందియున్నారు.

*ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. రోమా 5:12.*

ఈ రీతిగా మరణం ప్రజలందరికీ సంప్రాప్తమాయెను. పిల్లలు పాపంలో జన్మిస్తున్నారు కాబట్టి ఇలా జరుగటం లేదు. కాని మనం ఈ తెలివిని పొందియున్నాము గనుక ఇలా జరుగుతుంది; అయిననూ, యేసుక్రీస్తు తప్ప చెడును ఎన్నుకోవడాన్ని తప్పించుకొనుటకు ఎవ్వరూ శక్తిమంతులు కారు. యౌవనులు తమ జీవితంలో ఈ విభాగం (phase) లోనికి ఎప్పుడు ప్రవేశిస్తారో అప్పుడు తెలుసుకుంటారు, ఎందుకంటే వారి మనస్సాక్షి తాము తెలుసుకునేలా చేస్తుంది. వారికి తెలిసి చేయాలనుకుంటున్న మంచిని కోరుకోకపోవడాన్ని గూర్చి వారు నేరారోపణగా భావించడం ప్రారంభిస్తారు. ప్రతి వ్యక్తి తాను మంచిది మరియు చెడ్డది అని నమ్మే వాటి యొక్క రెండు చాలా పొడవైన జాబితాలను వృద్ధి చేసుకుంటాడు. ఎప్పుడైతే ఒక యౌవన వ్యక్తి యొక్క మనస్సు, హృదయం మరియు మనస్సాక్షి అనేవి రెండు జాబితాలపై ఆధారపడిన తమ ప్రవర్తనను గూర్చి తమకు తాముగా తీర్పు తీర్చుకునే స్థితికి పరిపక్వత చెందు తాయో, అప్పుడు వారొక అపరాధం గల మనస్సాక్షిని వృద్ధి చేసుకుంటారు (రోమా 2:14, 15). ఇది వారి ముఖాకృతికి మార్పు కలుగచేస్తుంది -అంటే తమ్మును తాము చూసుకునే తీరు. తమ్మును తాము గ్రహించుకోవడమనేది వారు ప్రవర్తించే తీరైవుంది.

అపరాధం అనేది మిక్కిలి భయంకరమైన ఒక భావం. వాస్తవానికి, తాము తెలుసుకున్న స్థితికి బయట తమ పాపం యొక్క అపరాధాన్ని ఉంచడానికి యౌవనస్థులు గొప్ప ప్రయత్నాలు చేయడమనేది చాలా భయంకరం. తమ తలంపులు, ఉద్రేకాలు మరియు ప్రవర్తనపై అప్రయత్న పూర్వకమైన న్యాయసభను నిర్వర్తించే స్థానానికి వారు పరిపక్వత చెందారు. తమ మనస్సాక్షిపై వారు అపరాధాన్ని కలిగి యున్నారు. తమ నిర్ణయాల కొరకైన బాధ్యతను తీసుకునే స్థాయికి వారు పరిపక్వత చెందారు, గనుక వారు తిరిగి జన్మించాల్సిన అవసరం ఉంది. అమాయకత్వానికి తిరిగి వెళ్ళటమనేది లేదు. వారికి ఒక అవకాశంవుంది. వారు దేవుని కృప మరియు నడిపింపు

నుండి వేరైపోయి సాతాను రాజ్యంలో మిగిలిపోగలరు. ఇది ఒకవేళ వారికి సంతోషం లేని అవకాశమైతే తమ అపరాధాన్ని గూర్చి తాము ఇంకేదైనా చేస్తారు. వారు అపరాధ భావంతో ఎరిగిన స్థితిలో జీవించలేరు. ఇది చాలా మంది ప్రజలకు మలుపు తిరిగే విషయమై వుంది. అంధకార సంబంధమైన సాతాను రాజ్యం కోసం యౌవనస్థులు దేవుని రాజ్యంలో ఉన్న గొప్ప వెలగల తమ పరిశుద్ధతను మరియు ముత్యములను తరచూ వదిలివేస్తుంటారు.

యౌవనదశ యొక్క వాస్తవికతను వెలుగులోనికి (focus) తెచ్చే నిమిత్తం ఈ పాఠంలో తయారు చేయబడిన కొన్ని క్లిష్టమైన సంగతులను క్లుప్తీకరిద్దాం. అతని లేదా ఆమె అహం సరిహద్దులు బాగా స్థాపించబడ్డాయి. యౌవనస్థులు తాము బాధ్యత గల వ్యక్తులని వారికి తెలుసు; అయినా, వారి స్వంత పథకాలను వారు తయారు చేసుకునే స్వేచ్ఛను వారు కలిగియున్నారు. అనుదిన జీవితం కొర్కైన అవసరతల నిమిత్తం వారు ఇంకా తమ తల్లిదండ్రులపై ఆధారపడియున్నారు. వారు అనేక సత్యాలను తెలిసికొని యుండవచ్చు కాని వారి అనుభవం పరిమితమైనది. జ్ఞానం అనేది జీవితం యొక్క అనుభవాలకు అన్వయించే సత్యం యొక్క క్రమశిక్షణయై వుండగా, వారు ఎక్కువ జ్ఞానాన్ని కలిగియుండరు.

వారి శరీరాలు ఇప్పటికిని ఒక క్రొత్త సాధనంలోనికి అభివృద్ధి చెందుతున్నాయి. వారు అనుభవించని కొన్ని పెద్దరికపు ప్రత్యేకతలను వారు కలిగియున్నారు. ఇప్పుడు వారు తమ స్వాభావికమైన లైంగిక కోరికను ఎరిగినవారై వున్నారు; అయినా, ఇది సంతృప్తి కోసం గట్టిగా అడిగే అవసరత కాదు, కాని ఇది సమయానికి తగ్గట్టుగా ప్రతిస్పందిస్తుంది. వారి కుటుంబానికి బయట ఉన్న ప్రజల సాంఘిక అంగీకరణ కొర్కైన తమ అవసరత స్పష్టంగా విస్తరించింది. జీవితంతోని ఈ క్రొత్త స్థానంలో ఏం జరుగుతుందో అనే దానిని గూర్చిన తమ భావాలను నిశ్చయించుకోవడానికి వారికి ఒక స్నేహితుడు అవసరమని భావిస్తారు. ఇది జీవితంలో "సహకారమును కోరు స్థానము" (buddy stage). ఇతరులు ప్రశంసించే దానిని వారు చేరుకోవాలని కోరుకుంటారు. వారు మహిమను కోరుకుంటారు.

వారందరికి ఇది ఒక భయకంపితమైనది, కాని దీనిని మనం మృదువుగా ఉంచటానికి ప్రేరేపకమైన క్రొత్త ప్రపంచమై వుంది. కొంతమందికి ఇది చాలా భయంగొల్పేదై వుంది, వారు ఒక చిన్న పిల్లవాని వలె లేదా ఒక చిన్న పిల్ల వలెఉండుటకు వెనక్కి వెళ్ళాలని ప్రయత్నిస్తారు. దీనికి తోడు, తమలో తాము మనస్సు యొక్క న్యాయసభ (mind court) ను కలిగియుండి వారికి వారే పాప అపరాధాన్ని ప్రకటించుకుంటారు. "ఆదాము పతనం" నుండి వారు కూడబెట్టుకున్న గుణలక్షణాలు పూర్తిగా వారిపై ఉన్నాయి. వారు ఎరిగినవారై యున్నారు. ఏది మంచిది మరియు ఏది చెడ్డది అని చెప్పబడిన దానిని గూర్చి వారు పూర్తిగా ఎరిగినవారైయున్నారు. చేయటానికి తమకు తెలిసిన మంచికి తగ్గట్టుగా తాము జీవించడం లేదని వారు ఎరిగియున్నారు. వారి మనస్సులో, హృదయంలో మరియు మనస్సాక్షిలో కలిగే నూతన పరిపక్వత అనేది వారు చేయకూడదని తమకు తెలిసిన దానిని చేస్తే వచ్చే అపరాధాన్ని వారెరుగునట్లు చేస్తుంది. వాస్తవానికి, వారెలా భావిస్తారో అనే దానిని వారెరిగియున్నారు. వారు అక్షరార్థంగా తమ అహం యొక్క సరిహద్దులలో వెనక్కి వెళ్లి తమను తాము చూసుకోగలరు. "పరిశీలించే అహం లేదా సర్వోత్కృష్టమైన అహం" (observing or transcendent ego) నకు సమానమైన దానిని వారు కలిగియున్నారు. ఎందుకంటే తమకు తాముగా పరిశీలించుకోగల సామర్థ్యతను వారు కలిగియున్నారు, అన్నిటిని చూసే వారి స్వంత దృష్టి నుండి వారు పారిపోలేరు. లేకవారు సర్వమును చూడగల దేవుని దృష్టినుండి తప్పించుకొనలేరు.

క్రైస్తవ వాతావరణంలో పెంచబడిన వారికి తెలిసే కొన్ని విషయాలున్నాయి, వారు తిరిగి జన్మించి యేసుక్రీస్తు సిలువ ఆశీర్వాదాల వలన దేవునితో సమాధానాన్ని ఆనందిస్తారని వారికి తెలుసు. క్రైస్తవ కుటుంబంలో పెంచబడిన ఆధిక్యత లేని వారు ఇతర మూలముల నుండి దేవుని సహాయాన్ని వెదకాల్సిన అవసరం వుంది. వారు ఒక సువార్త బోధకుడ్ని కనుగొనాలని గాని ఒక సువార్త బోధకుడి చేత వారు కనుగొనబడాలని గాని మనం ప్రార్థించాలి.

ఆత్మీయ పరిపక్వత లేని క్రైస్తవ కుటుంబంలో పెంచబడినవారు కొన్ని న్యూనతా భావాలను కలిగియుంటారు. మందపై పెద్దలుగా నియమింపబడిన విజయవంతులైన తల్లిదండ్రులున్న పరిపక్వత గల సంఘంతో గనుక వారు సంబంధాన్ని కలిగియుంటే, వారికవసరమైన సహాయాన్ని వారు పొందుతారు. దేవుని పిల్లలుగా ఆనందించే పరిశుద్ధతను మరియు దేవుని రాజ్యాన్ని పోగొట్టుకునే విషయంలో సహాయం కోసం వారు కొంతమంది పరిపక్వత గల క్రైస్తవులను కనుగొంటారు (మత్తయి 18:2-6).

ఈ అద్భుతమైన యౌవనులపై సాతాను దృష్టంతయు ఉంటుందని మనం నిశ్చయంగా చెప్పవచ్చు (1 పేతురు 5:8). సాతాను మానవాళిలో దేవుడు ఉంచిన ప్రతి స్వాభావిక అవసరతను సంతృప్తి పరచుటకు ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని ప్రవేశపెడతాడు. సాతాను ఒక అవసరతను సంతృప్తిపరచడానికి తాత్కాలికమైన ఏర్పాటు చేస్తాడు కాని ఇది మరొక స్వాభావిక అవసరతకు ఖచ్చితంగా విఘాతం కలిగిస్తుంది. మనల్ని మనం పటిష్టపరచుకొనుటకు దేవునిచేత మన కివ్వబడిన అవసరతలన్నియు సంతృప్తిపరచబడాల్సిన అవసరత ఉంది లేదా సంతృప్తి యొక్క నిరీక్షణ అవసరమై వుంది. సాతాను ప్రేరేపణ సంతృప్తిపరచబడజాలని దురాశను ఉత్పత్తి చేస్తుంది (1 యోహాను 2:15-17). సాతాను అబద్ధమాడు చున్నప్పటికిని, వాడు విజయవంతమైన వ్యాపారవేత్త (యోహాను 8:44). యేసు కృప మరియు సత్యము రెండిటిని ప్రసాదిస్తున్నాడు (యోహాను 1:17). మనం ఆయన మాట విని విశ్వాసాన్ని కలిగియుండాల్సిన అవసరం ఉంది.

యౌవనస్థులు ఒక చిన్న పిల్లవాని వలెనో లేదా ఒక చిన్న పిల్ల వలెనో ఉండటాన్ని వదిలివేయాలి. యౌవనస్థులైన మగ పిల్లలు మరియు ఆడపిల్లలు శిశువుగా ఉండటాన్ని వదిలివేయడమనేది, "ఆదామునందు" ఉన్న జీవిత స్వభావం. యౌవనులైన పెద్దలు యౌవన దశను వదిలివేయడమనే అంశంపై మన తర్వాత పాఠం ప్రారంభమవుతుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. యౌవన దశలో ఉన్న వ్యక్తిని వివరించండి.
2. ఈ పాఠం యొక్క ఉద్దేశం ఏమిటి?
3. "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను" అనే యేసు ప్రకటన ఎందుకని క్రైస్తవులు ఆసక్తిని పట్టుకుంటుంది?
4. యేసును "తెలుసుకోవడం మరియు యేసుచేత తెలుసుకోబడటం" తో క్రొత్త నిబంధనలో ఉన్న జీవ నియమాల యొక్క సంబంధం ఏమిటి?
5. "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులైయుండుడి" అనేది మానవునికి ఎందుకు సాధారణమైనదిగా వుంది?
6. అడుగుటకు, వెదకుటకు మరియు తట్టుటకు యేసు ఇచ్చిన ప్రోత్సాహం అనేది మానవాళి యొక్క స్వాభావిక అవసరతలకు ఎలా సంబంధించినదై వుంది?
7. యేసు ప్రారంభించిన కొండ మీద ప్రసంగ విధానానికి మరియు తీర్పు ప్రకటన విధానానికి ఉన్న సాధ్యమగు సంబంధం ఏమిటి?
8. యౌవన పిల్లల తల్లిదండ్రులు స్వాభావిక అవసరతల సిద్ధాంతాన్ని ఎందుకు అర్థం చేసుకోగలరు?
9. ఏ భావంలో తల్లులు మరియు తండ్రులు దేవునితో సహకరించే తల్లిదండ్రులై యున్నారు (co-parents) ?
10. యౌవన దశ యొక్క అభ్యాసంలో "అహంతో కూడిన హద్దులు" అనేది ఎందుకని ప్రాముఖ్యమైన అంశంగా ఉంది?
11. ఇతరులతో ఆటలు ఆడటంలో పిల్లలుకున్న ఆసక్తి తమ స్వాభావిక అవసరతలకు ఎలా సంబంధించినదై వుంది?
12. పిల్లలు వారు సాధించే వాటి నుండి ఆహ్లాదాన్ని పొందుతారు. వారు సాధించిన దానిని బట్టి ప్రశంసించబడినప్పుడు వారు మరింత ఆహ్లాదాన్ని పొందుతారు. తర్వాత సందర్భంలో సంతృప్తిపరచబడుతూ ఉండే వారి అవసరతకు పేరు పెట్టండి.
13. ఒక బిడ్డను ఆట వస్తువుగా పరిగణించటం అనేది ఎందుకు అర్థరహితమైనదిగా ఉంటుంది?
14. ఒక ప్రేమించే తల్లి గాని తండ్రి గాని అజాగ్రత్త వల్ల వారి పిల్లలు తమ గురించి తాము న్యూనతా భావాలను అభివృద్ధిపరచుకునేలా ఎలా కారణమవుతారు?
15. తల్లిదండ్రులు తమ స్వంత న్యూనతా భావాలను వారి పిల్లలపైకి ఎలా స్థానభ్రంశం (transfer) చేస్తారు?
16. స్తబ్దతగా నేర్చుకునే దృక్పథాన్ని (concept of passive learning) వివరించండి.
17. "ఒక బిడ్డను పెంచటం ఎలా?" అనే అంశంతో బైబిలులో ఒక ప్రత్యేకమైన పుస్తకాన్ని గాని పత్రికను గాని ఉంచటం దేవునికి ఎందుకని అవసరమై యుండ లేదు?
18. ఆదాము హవ్వలు నిబంధనను అతిక్రమించినందు వలన మానవాళి "ఎరిగి యుండుట" (awareness) అనే సామర్థ్యతను పొందియున్నారు. ఎరిగి యుండుట అనేది మానవాళి జీవితాన్ని ఎలా కష్టతరమైనదిగా చేస్తుంది?
19. దేవుని కుమారుని అభివృద్ధి కొరకైన శ్రమల కార్యక్రమం చేత దేవుని క్రమశిక్షణను అధికం చేసే క్రైస్తవుని నాలుగు సహాయకర వైఖరులను పేర్కొనండి.
20. రోమా 5:21 ఒక అవకాశాన్ని కోరే విషయంగా మారే జీవిత స్థానానికి పేరు పెట్టండి.
    - ఎ. ఈ స్థానం నొద్ద దేవుడు ప్రజలకిచ్చే అవకాశాలను పేర్కొనండి.
    - బి. జీవితంలో ఈ స్థానం "భయకంపితమైనది"గా ఎందుకు ఉంటుంది?
    - సి. ఈ స్థానం నొద్ద కొంతమంది తమ భయాన్ని తప్పించుకొను నిమిత్తం వారు ప్రయత్నించే పద్ధతి ఏమైయుంటుంది?
    - డి. తమ పరిశుద్ధతను మరియు దేవుని రాజ్యాన్ని వదిలివేయడాన్ని ఈ వ్యక్తి యొక్క తల్లిదండ్రులు ఎలా సమర్పించారు?